ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 104
పేజీలు : 3
ఆదివారం, డిసెంబర్ 28, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## కొండరెడ్ల కుటుంబాలలో వెలుగులు

### -నెలవారి మాస్టర్ ప్లాన్ తయారు



**టీ.మీడియా,డిసెంబర్27,దమ్మపేట** :మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్లలో గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి ఆర్థికంగా అభివ ృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో అన్ని శాఖల అధికారులతో నెలవారి మాస్టర్ ప్లాన్ తయారుచేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టి పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో ఆయన పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలతో పాటు ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని, చేతివ ృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో చేయూత అందించాలని, కొండరెడ్ల గిరిజన కుటుంబాల అభివ ృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ద్వారా ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు అన్నారు. ముఖ్యంగా ఈ గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణం, అంగనవాడి భవనము, పాఠశాల భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయులు చూడాలని, ఐదవ తరగతి కంటే పై చదువులు చదివే పిల్లలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. . కొండరెడ్ల కుటుంబాలు కోరిన విధంగా ఏప్రిల్ వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అలాగే సబ్ సెంటర్ నిర్మాణం గ్రామపంచాయతీ భవనం పామాయిల్ మొక్కల పెంచుకునే కుటుంబాలకు బోరు సోలార్ తో కరెంటు సౌకర్యం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు రాని కుటుంబాలకు త్వరలో అందరికీ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. కొండరెడ్ల గ్రామాలకు క్యాజ్ వేలు,

మిగతా 3లో

# శ్రామిక విభజనను వ్యతిరేకిద్దాం

### ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మె
### -సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఏకే పద్మనాభన్







**టీమీడియా,డిసెంబర్ 27,ఖమ్మం:**మిలిటెంట్ పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని సీఐటీయూ జ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ ఏకే పద్మనాభన్ పిలుపునిచ్చారు. 2026 ఏడే ది శ్రామికలోకానికి కీలక సంవత్సరం అవుతుందన్నారు. మోడీ ప్రభుత్వ శ్రామి క వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నూతనంగా నిర్మించిన సీఐటీయూ జిల్లా కార్యాలయం (బీటీ రణదివే) భవనాన్ని పద్మనాభన్ శనివారం ప్రారంభం చేసారు . అంతకుముందు ఖమ్మం పెవిలియన్గ్రౌండ్ నుంచి గట్టయ్యసెంట ర్ లోని భవనం వరకు నిర్వహించిన ర్యాలీలో సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, ఎ ాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య తదితరులతో కలిసి పాల్గొన్నా రు. యూనియన్ జెండాను సీనియర్ నాయకులు పి.రాజారావు ఆవిష్కరించిన అనంతరం భవనాన్ని పద్మనాభన్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

**వర్గపోరాటాల్లో సీఐటీయూ పాత్ర భిన్నం**

బీటీ రణదివే పేరుతో ఉన్న స్మారక భవనాన్ని ప్రారంభించే అవకాశం రావటాన్ని గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. అందుకు ఖమ్మం జిల్లా సీఐటీయూ కమిటీ కి క ృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రకటించారు. నయా ఉదారవాద ఆర్థిక విధానాల సమయంలో సీఐటీయూ అనేక సవాళ్లు ఎదుర్కొందన్నారు. అయినా ఇటు కార్మి కుల కోసం. అటు కర్షకుల కోసం సంయుక్త

మిగతా 2లో

## నగరంలో నకిలీ విత్తనాల రగడ




టీ మీడియా, డిసెంబర్ 27,ఖమ్మం :గాంధీ చౌక్ లో వెంకట రమణ పెస్టిసైడ్స్ లో నకిలీ కూరగాయల విత్తనాల కలకలం. గత జూలై లో 12 ప్యాకెట్ల చిక్కుడు విత్తనాలు కొనుగోలు చేసిన కామేపల్లి మండలం బాసిత్ నగర్ కు చెందిన రైతులు... దిగుబడి సమయానికి చిక్కుడు పంటకు బదులు పిచ్చిఆనప కాయలు కాసిన వైనలబోదిబోమంటూ పెస్టిసైడ్ షాపు వద్దకు వెళ్ళి ఆందోళన చేసిన రైతులు...పొరపాటు జరిగింది,ఆ విత్తనాలకు బదులు మరో రకం విత్తనాలు మాత్రమేఇస్తామని,నష్టపరిహారం ఇవ్వమని చేతులెత్తేసిన వెంకట రమణ పెస్టిసైడ్స్...గత మూడు నెలలుగా విత్తనాలు ఇవ్వక,నష్టపరిహారం ఇవ్వకపోవడంతో పెస్టిసైడ్స్ షాపు ముందు గొడవ కు దిగిన రైతులు...దర్యాప్తు చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు..

# కేసీఆర్‌కు చరమగీతమే

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**టి మీడియా ,డిసెంబర్ 27 , మహబూబాబాద్ :** గత పదేళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనకు స్వస్తి పలికి, ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ విజయం కార్యకర్తల కష్టార్జితమని కొనియాడారు. "పదేళ్ల కాలంలో నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని,

మిగతా 2లో





# నిబంధనలకు విరుద్ధంగా మట్టి క్వారీ

### జనావాసాల మధ్య తవ్వకాలు

**టీ మీడియా, డిసెంబర్ 27, మధిర :**
ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి జనావాసాల మధ్య అక్రమంగా ఏర్పాటు చేసిన మట్టి క్వారీపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంపిమల్ల గ్రామంలోని ఇళ్ల మధ్య జరుగుతున్న మట్టి తవ్వకాలను నిరసిస్తూ శనివారం ఉదయం కాలనీవాసులు మట్టి రవాణా చేస్తున్న లారీలను అడ్డుకుని నిలిపివేశారు.

## నివాసాల మధ్య మృత్యు గుంతలు

గ్రామస్తుల కథనం ప్రకారం.. గత కొన్ని రోజులుగా కొంతమంది వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ల మధ్యలో సుమారు 50 అడుగుల లోతులో భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఈ తవ్వకాల వల్ల ఏర్పడిన అగాధాలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ గుంతల్లో పడి మనుషులు లేదా పశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో ఇంత లోతుగా మట్టిని తరలించడం వల్ల భవిష్యత్‌లో ఇళ్ల పునాదులు దెబ్బతినే అవకాశం ఉందని వాపోతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏది?**

ప్రభుత్వ అనుమతులు ఉన్నాయో లేదో తెలియదు కానీ, నిబంధనల ప్రకారం జన నివాసాలకు దూరంగా ఉండాల్సిన క్వారీని ఇళ్ల మధ్య ఎలా అనుమతిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ రవాణా సాగుతోందని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**తక్షణమే నిలిపివేయాలి**

తక్షణమే తవ్వకాలను నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రొంపిమల్ల గ్రామస్తులు రెవెన్యూ, మైనింగ్ అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు.

## బెల్ట్ షాపులను మూసేయాలని

## ఎక్సైజ్ ఆఫీస్‌ను ముట్టడించిన మహిళలు

**టీ మీడియా, డిసెంబర్ 27, మధిర :**మధిర మండలం చిలుకూరు గ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపుల అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ మహిళలు శనివారం కదం తొక్కారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయించి భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ ఎస్ఐ సి.జనార్ధన్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ?ఈ సందఠరేగా మహిళలు మాట్లాడుతూ.. గ్రామంలో బెల్ట్ షాపుల వల్ల శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం బాటిళ్లపై స్టిక్కర్లు లేకుండా పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ నుండి మద్యాన్ని తీసుకువచ్చి గ్రామంలో విచ్చలవిడిగా అమ్ముతున్నారని ఆరోపించారు. ?ఈ మందు వల్ల గ్రామంలో ప్రతిరోజు అల్లర్లు జరుగుతున్నాయని, గ ృహహింస పెరిగిపోతోందని వాపోయారు. గతంలో పలుమార్లు పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే, ఆందోళనకు దిగాల్సి వచ్చిందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధ ృతం చేస్తామని మహిళలు హెచ్చరించారు. ?మహిళల ఆందోళనకు సీపీఎం మండల కార్యదర్శి మంద సైదులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సవరం వెంకటేశ్వర్లు, నిడమానూరి సంగమేశ్వరరావు, లగడపాటి వెంకయ్య, వీరబాబు, క ృష?, శేషగిరి, సత్యం, చాట్ల రమేశ్, దాసు, జానపాటి తిరుపతిరావు, మహిళా నేతలు మల్ల వెంకట్ రావమ్మ, రేగమూడి రాణి, నిడమానూరి రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, రాయల లలితమ్మ, పిక్కిలి వెంకట్ రావమ్మ, క ృష? శిరీష పాల్గొన్నారు.





## రహదారి సెంట్రల్ లైటింగ్ త్వరగా పూర్తి చేయాలి

### సర్పంచ్ సదర్ లాల్

**టీ మీడియా,డిసెంబర్ 27, అశ్వాపురం :**మండలంలోని అశ్వాపురం మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి డివైడర్లు నిర్మాణము చేసి నాలుగు నెలలు అయిందని డివైడర్ల నిర్మాణ సమయంలో రోడ్డును తవ్వడం వలన రోడ్డు దెబ్బ తిన్నదని వాహనాలు రాకపోకలకు ప్రయాణికులకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపార సముదాయాల వ్యాపార వర్గాలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాహనాలు రాకపోకల సమయంలో వాహనాల వెంట దుమ్ము లేవడంతో ప్రయాణికులకు, వ్యాపారస్తులకు,కొనుగోలుదారులకు పలు అనారోగ్య కారణమైన వ్యాధులు ప్రబలి ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఎట్టి పరిస్థితుల్లో త్వరితగతిన డివైడర్లకు ఇరువైపులా రోడ్డు నిర్మాణం చేపట్టి రెండు వైపులా రోడ్డును వేయాలని అన్నారు.రోడ్డు నిర్మాణం చేపట్టకపోవటం పలు రకాల వాహనాల బొగ్గు,పాత ఇనుము,ఇటుక,ఇసుక, ఇతరాత్ర వాహనాలు తిరగడం వల్ల లేచే దుమ్ము, గాలిలో కలిసి చలి కాలం కావడంతో గొంతులో మంట,దగ్గు,ఆస్తమా ఉన్నవారు పలు రోగాల బారిన పడి వేలాది రూపాయలు పెట్టి ఆసుపత్రుల చుట్టూ తిరగ వలసి వస్తున్నదని రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలలో దుమ్ము పేరుకు పోయి ఇబ్బంది పడుతున్నారని కొనుగోలుదారులు, వాహనదారు లు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ సర్పంచ్ అయిన తనకు ప్రజలు వారి ఆరోగ్యాలు ముఖ్యం అని రోడ్డు నిర్మాణము వెంటనే చేపట్టకపోతే ప్రజలు విసిగెత్తిపోయి ఆగ్రహావేశాలకు గురికావాల్సి వస్తుందని,వారి ఆరోగ్యాలను కాపాడే బాధ్యత ప్రజా ప్రతినిధులగా మనందరిమీద ఉన్నది కావున వీలైనంత త్వరగా అశ్వాపురంలో రోడ్డు నిర్మాణం చేపట్టి అశ్వాపురం మండల ప్రజలలో వ్యాపారస్తులలో సంతోషాన్ని కలగ చేయాలని అశ్వాపురం గ్రామ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మరియు ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావులు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందించారు.

## ఆంధ్ర వడ్లు, తెలంగాణలో అమ్మకం

### -500 బోనస్ కోసమేనా..?



**టీ మీడియా, డిసెంబర్ 27,భద్రాచలం:** పరిసర ప్రాంతాలలో ఉన్న ఆంధ్ర ప్రాంతాల నుంచి, కొంతమంది వ్యాపారులు అక్రమంగా వడ్లు కొనుగోలు చేసి, తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చే క్వింటాకు 500 బోనస్ కోసం ఆంధ్ర వడ్లు తెలంగాణలో మసి బూసి మారేడు కాయ చేసి అమ్ముకుంటూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు? ఇదంతా ఒక ఎత్తు అయితే ఇంత జరుగుతున్న సంబంధిత వ్యవసాయ శాఖ తనిఖీ అధికారులు భద్రాచలంలో మొక్కుబడుగా మాత్రమే తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ వడ్ల అమ్మకానికి పరోక్షంగా సహకరిస్తున్నారని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి... అసలు ఈ అక్రమ వడ్ల లారీలు వెళుతుంటే కనీసం భద్రాచలం వ్యవసాయ తనిఖీ కేంద్రం వద్ద ఆగుతున్నాయా లేదా ఒకవేళ ఆగితే ఎటువంటి కాగితాలు చూపించి వెళుతున్నారనేది అర్థం కాని పరిస్థితి ఏది ఏమైనా ఆంధ్రాలో వడ్లుకొని తెలంగాణలో అమ్ముకుంటున్న అక్రమ వ్యాపారులపై, అదే విధంగా వారికి సహకరిస్తున్న వారిపై విచారణ జరిపి, అవసరమైతే సీసీ కెమెరాలు పుటేజులు చెక్ చేసి, చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

## మద్యం దుకాణాల తనిఖీ

### బెల్ట్ షాపు లో మద్యం పట్టివేత



**టీ మీడియా, డిసెంబర్ 27, సింగరేణి (కారేపల్లి) :** మండల కేంద్రమైన కారేపల్లి లో గల మద్యం దుకాణాన్ని సింగరేణి ఎక్సైజ్ ఎస్సై బి.వసంత లక్మి శనివారం తనిఖీ చేశారు. మద్యం దుకాణాలలో క్రయవిక్రయాలతో పాటు మద్యం శాంపిల్స్ కు సంబంధించి పరిశీలించారు. మద్యం దుకాణాలలో నిబంధనలకు అనుగుణంగానే విక్రయాలు జరపాలని సూచించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను అకస్మికంగా తనిఖీలు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను పట్టుకున్నారు. వాటిపై విచారణ నిర్వహించి సంబంధిత బాధ్యులతో కేసు నమోదు చేయనున్నట్టు ఎక్సైజ్ ఎసై వసంతలక్ష్మి తెలిపారు.

## శ్రామిక విభజనను

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష?వర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ బపి రంగ సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఎం. సాయిబాబు, బి.మధు, రాష్ట్ర నాయక రాలు జ్యోతి, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర ఉప ఎధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, ఎస్ డబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వజ్రా ల శ్రీనివాసరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావ 3. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య, సీఐటీయూ జిల్లా ఆఫీస్వేరర పెరుమాళ్లపల్లి మోహన్రావు, వై.విక్రమ్. ముదాం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## నామినుగా- ఘరానా మోసం

**టీ మీడియా, డిసెంబర్ 27, కోదాడ:** కోదాడ శివారు లక్ష్మీపురం కాలనీకు చెందిన షేక్ ముంతాజ్ బేగం 12-04-2022న చనిపోయినది. మ ృతురాలి కుమార్తె నసీమ శనివారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొంత మంది ముఠా నాయకులు ముంతాజ్ బేగం కూతురు అయిన షేక్ నసీమ వద్దకు వెళ్లి మీ అమ్మ కు లేబర్ కార్డు చేపిస్తా అని ఆమె దగ్గర 5000 వేలు తీసుకొని వెళ్ళినారు. తరువాత కొన్ని రోజులకు ఆమె వారిని అడగ్గా డబ్బులు వస్తాయని దాట వేశారు. కొన్ని రోజులకు నీకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పాలసీ మీద 250000 లక్షలకు చెక్ వచ్చినది అని మా ఇంటికి బీమా అధికారులు వచ్చారు.అయితే జరిగిన మోసం తెలిసినది ఏమనగా మా అమ్మ పేరున ఉన్న పాలసీ ని నేను చేయించమని కాగితాలు ఇచ్చిన పెద్ద మనిషి నాకు తెలవకుండా మా అమ్మ చనిపోతే నామినుగా ఉన్న నా పేరును తొలగించి నా పేరుతో ఉన్న మరో నసీమను పెట్టి బీమా క్లెయిమ్ చేశారు. కావున నా యందు దయ ఉంచి నాకు నాయం జరిగే వరకు పోరడుతాను ఇట్టి విషయంను పోలిష్ వారికీ కంప్లైంట్ ఇస్తాను ఇలా ఎన్నో మోసాలు చేస్తున్న వారినుండి ప్రజలు అప్రమతంగా ఉండాలని నసీమ తెలిపారు. తన డబ్బులు తనకు ఇప్పించాలని కోరుతున్నారు.



## వైన్ యాజమాన్యం ముసుగులో బెల్ట్ షాపులు

### -30 ఫుల్ బాటిల్స్ స్వాధీనం

**టీ మీడియా, డిసెంబర్ 27, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం కేంద్రంలో గల ఒక వైన్ షాప్ ముసుగులో బెల్ట్ షాపులు యథేఛగా నడుస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. భాగ్యనగర్ తండా గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 30 ఫుల్ బాటిల్స్ మద్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వైన్ షాప్‌కు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, గ్రామాలు, తండాల కేంద్రంగా చేసుకుని బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. లైసెన్స్ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమ వ్యాపారం నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయ నష్టం వాటిల్లుతున్నట్లు సమాచారం.స్థానికుల ఫిర్యాదుల మేరకే అధికారులు దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే ఇంతకాలంగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నా సంబంధిత యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోక పోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంత ృప్తి వ్యక్తమవుతోంది. గ్రామాల్లో బెల్ట్ షాపుల కారణంగా యువత తప్పుదారిలో పడుతున్నారని, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి దాడులు చేసి మళ్లీ మౌనం వహిస్తే అక్రమాలు ఆగవని, లైసెన్స్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వైన్ షాప్ ముసుగులో బెల్ట్ షాపులు నడుపుతున్న యాజమాన్యాలపై గట్టి చర్యలు తీసుకుంటారా? లేక మళ్లీ ఇదంతా కాలగఠరేలో కలిసిపోతుందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## పోస్టల్ ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి



**టీ మీడియా, డిసెంబర్ 27, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లిలో ఈనెల 29,30,31 తేదిలలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) తెలిపారు. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ పిల్లలకు కొత్త ఆధార్, ఆధార్ కార్డులో మార్పులు, సెల్ నెంబర్ నమోదు, బయోమెట్రిక్ అఫ్‌డెట్ వంటి పనులు చేసుకోవచ్చన్నారు. నిత్యజీవితంలో ఆధార్ కార్డు అవశ్యకత ఎంతో ఉందని దానిలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేసుకోవాలని కోరారు.



## స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వార్మ్ బ్యాగులు పంపిణి

**టీ.మీడియా,డిసెంబర్27,చింతూరు:**చింతూరు డివిజన్ పరిధిలోని పీహెచ్ సి, సిహెచ్సి, ఐ సి డి యస్ కేంద్రాల్లో 500 వార్మ్ బ్యాగ్‌లు సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వఛరేద సంస్థ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సి యస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడింది. రూ.1 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టును సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వఛరేద సంస్థ అమలు చేసింది.ఈ సందరరేగా చింతూరు సి హెచ్ సి సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి మాట్లాడుతూ, చలికాలంలో గర్భిణీ మహిళలు, ప్రసూతి అనంతర తల్లులు, చిన్నారులకు ఈ వార్మ్ బ్యాగ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇలాంటి సి యస్ ఆర్ కార్యక్రమాలు ప్రభుత్వ ఆరోగ్య సేవలకు బలాన్ని చేకూరుస్తాయని పేర్కొంటూ, హ్యుందాయ్ సంస్థకు, సమారిటన్స్ ఫర్ ద నేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## కాళ్లు మొక్కుతా బాంఛన్ అన్నదాత వేడుకోలు

**టి మీడియా ,డిసెంబర్ 27 , మహబూబాబాద్ :** కాళ్లు మొక్కుతా బాంచన్.. ఒక్క యూరియా బస్తా ఇప్పించండి.. అంటూ అధికారి కాళ్ల మీద పడి ఓ అన్నదాత వేడుకున్నాడు. యాసంగి సీజన్ మొదలైనప్పటికీ రైతులకు సరిపడా యూరియా ఇవ్వకపోవడంతో ఇలా ఓ రైతన్న కాళ్ల మీద పడ్డాడు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది.యూరియా బస్తాలు ఇస్తారనే సమాచారంతో పెద్ద నాగారం వద్ద గల నర్సింహులపేట రైతు వేదిక వద్ద రైతులు శనివారం తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ఈ క్రమంలో కొంతమందికి యూరియా బస్తాలు ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు. ప్రైవేటు షాపుల్లో పురుగుల మందులు కొనడానికి లింకు పెడుతూ వారికి యూరియా బస్తా ఇవ్వలేదు. ఈ క్రమంలో అన్నదాతలు, వ్యవసాయ అధికారుల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. దీంతో ఏవో అక్కడి నుంచి వెళ్లబోయాడు. సూర్య అనే రైతు ఏవోను అడ్డుకుని యూరియా ఇవ్వాలని బతిమిలాడుకున్నాడు. మొక్కజొన్న సాగు చేసి నెలరోజులు గడుస్తున్నా యూరియా బస్తాలు ఇవ్వడం లేదని.. దీంతో ప్రైవేటు షాపుల్లో యూరియా బస్తాలతో పాటు పురుగుల మందు కొనుగోలు చేయాల్సి వచ్చిందని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఒకటి రెండు బస్తాలు ప్రైవేటులో కొనుగోలుచేశామని.. దానికి లింకు పెడుతూ యూరియా ఇవ్వమని తిరకాసు పెట్టడం భావ్యం కాదని ఏవో కాళ్ల మీదపడి ఆవేదన వ్యక్తం చేశారు.

## కేసీఆర్‌కు చరమగీతమే

ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ధనిక రాష్ట్రాన్ని దివాలా తీయించి, రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని బీఆర్ఎస్ నాయకత్వంపై నిప్పులు చెరిగారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల పేరుతో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, తప్పు చేసిన వారు ఎవరైనా సరే చట్టానికి దొరకాల్సిందేనని హెచ్చరించారు. సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండేలా రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'భూ భారతి' వంటి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొండరెడ్ల కుటుంబాలలో వెలుగులు

చెప్తాల నిర్మాణం, రోడ్డు సౌకర్యం కొరకు దాదాపు 30 కోట్ల రూపాయలు కేటాయించామని ఏప్రిల్ మాసానికి పనులు ప్రారంభించాలని అన్నారు.

**జారే ఆదినారాయణ అశ్వరావుపేట శాసనసభ్యులు**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలంలోనే కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి అన్ని కొండరెడ్ల గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ముఖ్యంగా గ్రామాలకు రోడ్లు కరెంటు నీరు వ్యవసాయానికి సంబంధించిన అన్ని వనరులు సమకూర్చామని, 237 కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు వందశాతం ఇల్లు అందించామని, అశ్వరావుపేట నియోజకవర్గానికి 11 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యంగా పూసుకుంట గ్రామంలో 21 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేసి అందించామని, గోగులపూడి, తిరుమలకుంట, గాండ్లగూడెం, కట్టుకూరు ఏప్రిల్ నాటికి మిగతా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు.

**జితేష్ వి పాటిల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్**

కొండరెడ్ల కుటుంబాలు ఏ సమస్య వచ్చిన వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని, ఏ సమస్య ఉన్న ముందుగా గ్రామ సర్పంచికి తెలియజేయాలని అలాగే వివిధ శాఖల అధికారులు ముఖ్యంగా తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ కొండరెడ్ల కుటుంబాల ఇంటింటికి తిరిగి వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలని అన్నారు.

**బి. రాహుల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి**

పూసుకుంట గ్రామానికి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈ గ్రామస్తులు కోరిన విధంగా గతంలో టెంట్ హౌస్, వ్యవసాయానికి సంబంధించిన రైతులకు ఐదుగురికి కరెంటు మోటార్లు, అందించామని ఇంకా 12 మంది రైతులకు అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, అలాగే పవర్ టిల్లర్స్, సోలార్ లైట్లు, రెండు డ్రిప్ ఇరిగేషన్ కి సంబంధించిన మిషన్లు అందించామని, యువకులకు నైపుణ్యాలు పెంపొందించు కొనుటకు వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణలు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, హౌసింగ్ పి డి. రవీంద్రనాథ్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెలోర్ మధుకర్, టీజీ ఆయిల్ ప్యాడ్ రాధాకృష?, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, ఎంపీఓ రామారావు, ఇన్చార్జి తాసిల్దార్ వాణి, హౌసింగ్ ఏఈ రాము, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, పూసుకుంట సర్పంచ్ ఊట్ల రాజిరెడ్డి మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**టి మీడియా ,డిసెంబర్ 27 , ఖమ్మం రూరల్:** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ్ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు, తరుణీ హాట్ సమీపంలో రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీకి 530 ఇళ్లను మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇల్లు నిర్మించుకునే వారు పునాది దశ నుంచి స్లాబ్ వరకు పూర్తి చేసే ప్రతి అంచెలోనూ నేరుగా వారి ఖాతాల్లోకే నిధులు జమ చేస్తామని, ఇందులో ఎక్కడా దళారుల ప్రమేయం ఉండదని



భరోసా ఇచ్చారు. రాబోయే మూడేళ్ల కాలంలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాలన సౌలభ్యం కోసం రూ. 45 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత భవనం గురించి మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం అక్కడక్కడా చెల్లాచెదురుగా ఉన్న సుమారు 19 ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటికి తీసుకురావడం వల్ల సామాన్య ప్రజలకు వ్యయప్రయాసలు తప్పుతాయని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన కేవలం 8 నుండి 9 నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 221 కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం ఇచ్చే ఈ సాయం ఒక గొప్ప వరమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర? కుమారి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుకు కత్తెర పురుగు గండం

**మొక్క దశ నుంచే దాడి చేసే అవకాశం**

**టి మీడియ ,డిసెంబర్ 27,నెల్లికుదురు/ఇనుగుర్తి:**ఆరుతడి పంటలైన మొక్కజొన్న సాగు పట్ల రైతులు మక్కువ చూపిస్తున్నారు. ప్రస్తుత వేసంగి సీజన్లో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండలంలో సుమారు 8,000 వేల ఎకరాలలో, ఇనుగుర్తి మండలం లో 5,000 ఎకరాల్లో ఇప్పటికే రైతులు మొక్కజొన్న విత్తుకున్నారు. ఇంకా ఈ పంట సాగు కోసం రైతులు విత్తుతూనే ఉన్నారు. మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు గండం పొంచి ఉంది.మొలక దశలోనే కత్తెర పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటికే అక్కడక్కడ కత్తెర పురుగు మొక్కజొన్న పంటకు ఆశిస్తుండడంతో రైతాంగం కలవర పడుతోంది.మొక్కజొన్నలో కత్తెర పురుగు వాతావరణాన్ని బట్టి జీవితకాలం 30 రోజుల నుంచి 90 రోజుల వరకు ఉంటుంది. ఇది తన జీవిత కాలంలో సుమారు 900 నుంచి 1500 గుడ్లు పెడుతుంది. తొలి దశలో తల్లి రెక్కల పురుగు లేత మొక్కజొన్న మొక్కలపై పెట్టిన గుడ్లు లద్దె పురుగులుగా మారి ఆకులపై ఉన్న పత్ర హరితాన్ని తింటాయి.రెండో దశలో ఈ లద్దె పురుగులు కాండాన్ని చేరుతాయి. సాధారణంగా ఈ పురుగుకు ఆకలి చాలా ఎక్కువ,ఇది ఆకులను జల్లెడలా మార్చేయడమే కాకుండా, మొక్క ప్రధాన భాగమైన మొవ్వలోకి చొరబడి కాండాన్ని లోపలి నుంచి తింటుంది. దీంతో మొక్కకు పోషకాలు అందవు. కంకి కూడా సరిగా తయారు కాక ఎదుగుదల పూర్తిగా దెబ్బతింటుంది. దీన్ని సకాలంలో గుర్తించకపోతే పంట అంతా నిలువునా ఎండిపోయి పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి ఏర్పడుతుంది.కత్తెర పురుగు ముందస్తు నిఘా తప్పనిసరని నెల్లికుదురు ఇంచార్జ్,ఇనుగుర్తి మండల ఏవో భూక్య మహేందర్ సూచించారు.విత్తిన తర్వాత 2-3ఆకుల దశలో 1500 పిపిఎం





వేప మందు పిచికారి చేయడం ద్వారా గుడ్ల దశలో ఉన్న పురుగులను నివారించవచ్చు. చేనులో 4నుంచి 5 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయడం వల్ల పురుగులను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవచ్చు.కత్తెర పురుగు సోకినట్లయితే తయోమెథాక్సామ్1%, క్లోరంట్రా నిలిప్రొల్ 0.5% కలిగిన గ్రాండ్యులర్ పురుగుల మందులు పురుగును నివారిస్తుందన్నారు. ఫోర్టెంజాడువా వంటివి కూడా మంచి ఫలితాలని స్తాయని చెప్పారు.